# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 2, జనవరి 2026


చలి తీవ్రత దృష్ట్యా..

# పాఠశాలల వేళలు మార్చాలి



## జిల్లా కలెక్టర్‌కు టీఎస్ యూటీఎఫ్ వినతి

**నస్పూర్, జనవరి 1, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలో గత కొద్ది రోజులుగా చలి తీవ్రత అధికంగా ఉన్నందున విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా పాఠశాలల పనివేళల్లో మార్పులు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండారపు చక్రపాణి, ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజావేణు మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత విపరీతంగా పెరిగిందన్నారు. ఉదయం వేళల్లో పొగమంచు, చలి గాలుల కారణంగా చిన్నపిల్లలు, విద్యార్థులు పాఠశాలలకు సమయానికి హాజరుకావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చలి కారణంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం కూడా గణనీయంగా తగ్గుతోందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, చలి తీవ్రత తగ్గే వరకు జిల్లాలోని అన్ని పాఠశాలల సమయాన్ని ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు మిగతా 2లో..

# ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి

**నిర్మల్ రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:**

ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు 2026కు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగేలా రోజువారిగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో దుర్గాప్రసాద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నవ వసంతంలో నూతన పదోన్నతులు

## శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ ★ ఏరియాలో 354 మందికి సర్వీస్ లింక్డ్ ప్రమోషన్లు

**నస్పూర్, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆర్.కె7 గనిని సందర్శించి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, జనరల్ మేనేజర్ కార్యాలయంలోనూ, ఆర్.కె7 గనిలోనూ నిర్వహించిన కార్యక్రమాలలో ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఆర్డర్ కాపీలను జీఎం స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో శ్రీరాంపూర్ ఏరియాలో మొత్తం 354 మంది ఉద్యోగులకు పదోన్నతులు (సర్వీస్ లింక్డ్ ప్రమోషన్లు) అందజేయడం సంతోషదాయకమన్నారు. సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి తమ పనిని పూర్తి ఏకాగ్రతతో, రక్షణ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రక్షణపై తీసుకునే శ్రద్ధే ప్రమాదరహిత సింగరేణికి పునాది అని ఉద్ఘాటించారు. సంస్థలో నూతనంగా చేరిన ఉద్యోగులు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలని జీఎం సూచించారు. సంస్థలో వారికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగాలని ఆకాంక్షించారు. నిబద్ధతతో పని చేసే వారికి సంస్థలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్.కె7 గని ఇప్పటివరకు 94 శాతం ఉత్పత్తిని సాధించడం పట్ల జీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన మూడు నెలల కాలంలో నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని వంద శాతం చేరుకోవడానికి ప్రతి ఒక్క మిగతా 2లో..

# బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి

- పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు
- ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఎస్పీ నితిక పంత్

**ఆసిఫాబాద్, జనవరి 1, ప్రభాతవార్త**




బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తున్న పిల్లలను, తప్పిపోయిన పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, షాపింగ్ మాల్స్, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన మిగతా 2లో..

సింగరేణి కార్మికుడి వ్యధ..

# కారుణ్య




- ఈ నెల 4న లఘు చిత్రం ప్రదర్శన
- వాస్తవ సంఘటనల ఆధారంగా నిర్మాణం: దర్శకుడు విష్ణు చిప్పకుర్తి

**నస్పూర్, జనవరి 1, ప్రభాతవార్త**

సింగరేణి ప్రాంతంలోని వాస్తవ సంఘటనలు, ఒక కార్మికుడి జీవితం ఆధారంగా తెరకెక్కించిన సందేశాత్మక లఘు చిత్రం కారుణ్య. విష్ణు చిప్పకుర్తి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఈ నెల 4వ తేదీన మంచిర్యాలలోని ఎస్‌వీసీ థియేటర్‌లో ప్రదర్శించనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ సందర్భంగా దర్శకుడు విష్ణు చిప్పకుర్తి మిగతా 2లో..

## చలి తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల వేళలు మార్చాలి

**(మొదటిపేజీ తరువాయి)**

మార్పు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వి. కిరణ్ కుమార్, జిల్లా కోశాధికారి బి. కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు జైపాల్, బారికి రావ్, తులసిపతి, రవికుమార్, తిరుపతి, శ్రీనివాస రెడ్డి, పోచన్న, లక్ష్మిరాజం, అయూబ్ ఖాన్, రవీందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, అనాథ పిల్లలను కేర్ హోమ్‌లకు తరలించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి ఏటా జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీసు శాఖ, విద్య శాఖ, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ సమన్వయంతో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100, 1098 కు సమాచారం ఇవ్వాలని, లేనిపక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## సింగరేణి కార్మికుడి వ్యధ.. కారుణ్య

**(మొదటిపేజీ తరువాయి)**

మాట్లాడుతూ.. సింగరేణి ప్రాంతంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనలను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని నిర్మించామని తెలిపారు. ఒక సింగరేణి కార్మికుడు తన కొడుకును ఉన్నత స్థాయిలో చూడాలని ఎన్నో కలలు కంటాడని, ఆ కొడుకు భవిష్యత్తు ఏమైందనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ చిత్రం రూపొందిందని వివరించారు. ఆ కార్మికుడి కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులను తెరపై చూడాల్సిందేనన్నారు. ఇదొక మంచి సందేశాత్మక చిత్రమని, కోల్ బెల్ట్ ఏరియాలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పక చూడాలని దర్శకుడు విష్ణు కోరారు. ఈ చిత్రంలో జబర్దస్త్ దమ్మాల శ్రీనివాస్, రాధిక, మూడుగుల స్వామి ప్రధాన పాత్రలు పోషించారు. ప్రశాంత్ ఫ్లోబి, నవీక్ పటేల్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర నటులు జబర్దస్త్ దమ్మాల శ్రీనివాస్, అర్జున్ ప్రసాద్, అనిల్, కెమెరామెన్‌లు ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## నవ వసంతంలో నూతన పదోన్నతులు

**(మొదటిపేజీ తరువాయి)**

ఉద్యోగి, అధికారి కంకణబద్ధులై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు తగిన ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఆర్.కె7 గని ఏజెంట్ కుర్మ రాజేందర్, డీజీఎంలు ఎస్. అనిల్ కుమార్ (పర్సనల్), ఆనంద్ కుమార్, ఆర్.కె7 గని మేనేజర్ తిరుపతి, క్వాలిటీ మేనేజర్ కె. వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పీవోలు ఎస్. సురేందర్, మురళి, ఆర్.కె7 గని సంక్షేమాధికారి సంతన్, గుర్తింపు సంఘం నాయకులు కొట్టే కిషన్ రావు, సారయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీ కొట్టిన కారు

**- ఒకరికి తీవ్రగాయాలు**



**సారంగాపూర్, డిసెంబర్ 01,ప్రభాత వార్త**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న నరేష్ బుధవారం పనులు ముగించుకొని తన స్వగ్రామమైన బోథ్ వైపు వెళ్ళుచున్నారు. సమయం సుమారుగా 8 గంటల నుంచి 9 మధ్య చించోలి (బి) ఎక్స్ రోడ్ వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన కారు వేగంగా అతని బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడున్న తెలిసినవారు ఆసుపత్రికి తరలిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు నిర్మల్ నుంచి హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చేర్పించారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## జిల్లా ఎస్పీకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై

**బజార్‌హత్నూర్, జనవరి 01, ప్రభాతవార్త:**

బజార్‌హత్నూర్ మండల ఎస్సై ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌ను గురువారం కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, జిల్లాకు సంబంధించిన సీఐలు, ఆయా మండలాల ఎస్సైలు, అధికారులు పాల్గొన్నారు.



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

# ఆదిలాబాద్‌లో వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆదిలాబాద్, జనవరి 1, ప్రభాతవార్త**

2026 సంవత్సరానికి సంబంధించి వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ అదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగింది. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ కార్యాయలంలో ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు నందుకుమార్, పురుషోత్తం, నరేష్, సురేందర్, నాగార్జున, రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని పరిష్కరించిన సర్పంచ్

**సారంగాపూర్, ప్రభాతవార్త:**



మండలంలోని జాం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో నీటి కొరతను సర్పంచ్ కరిపె రవళీ విలాస్ పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరిపె రవళీ విలాస్ మాట్లాడుతూ ఇందిరమ్మకాలనీలోని ప్రజలు తమకు తీవ్రంగా నీటి ఇబ్బంది ఎదురైతుందని తెలుపడంతో వెంటనే ఆ కాలనీలో ఉన్న బోరును రిపేర్ చేయించి నీటి ఎద్దడిని తీర్చడం జరిగిందన్నారు. దీంతో ఆ కాలనీవాసులు ఎంతో సంతోషపడ్డారు. సర్పంచ్‌ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- సర్పంచ్ సాహెబ్ రావు**



**సారంగాపూర్, ప్రభాతవార్త:**

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ సాహెబ్ రావు అన్నారు. గురువారం మండలంలోని కంకేట గ్రామంలో తమ సొంత నిధులతో గ్రామానికి చెందిన యువకులకు క్రికెట్ కిట్టు, వాలీబాల్స్, నెట్, సెటిల్ బ్యాట్లును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి, దోహదం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించిన సర్పంచ్ సాహెబ్ రావుకు యువకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లస్మన్న, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగాలి

**- ఐఎన్‌టీయూసీ నేత జెట్టి శంకర్ రావు**

**నస్పూర్, జనవరి 1, ప్రభాతవార్త**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్‌లను ఐఎన్‌టీయూసీ నాయకులు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో కార్మికుల భద్రతకు యాజమాన్యం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూనే లక్ష ్య ఉత్పత్తి సాధనలో మరింత విశేష కృషి చేయాలని సూచించారు. అలాగే, ఉత్పాదకతను పెంచడంతో పాటు కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని యాజమాన్యాన్ని కోరారు. దీనికి జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ, సంస్థాగత సంస్కరణలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సంస్థ భవిష్యత్తు అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్ నాయకత్వం యాజమాన్యానికి తమ సహాయ, సహకారాలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు గరిగే స్వామి, తిరుపతి రాజు, జీవన్ జోయల్, ల్యాగల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మనోజ్, చంద్ర మోహన్, జీవన్ రావు, నాయకులు ఓరం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలి

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త:**

ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్ లతో కలిసి రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా తొలిరోజు అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులతో ట్రాఫిక్ నియమాలపై సమీక్ష సమావేశం నిర్వహించి ఉద్యోగులు, అధికారులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించి సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి, ఉద్యోగి మోటారు వాహనాల చట్టంలో పొందుపరిచిన రహదారి నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, వాహనం నడిపే సమయంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మనపై మన కుటుంబం ఆధారపడి ఉంటుందని, కుటుంబ సభ్యుల సంతోషం కోసం రహదారి ప్రయాణం సురక్షితంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మూడు భూగర్భ గనులలో వంద శాతానికి పైగా ఉత్పత్తి

**- శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్**

**నస్పూర్, జనవరి 1, ప్రభాతవార్త**

అందరం కలిసికట్టుగా, సమిష్టి కృషితో, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి కంపెనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జనరల్ మేనేజర్ పిలుపునిచ్చారు. గురువారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియాలో డిసెంబర్ నెలలో సాధించిన ఉత్పత్తి వివరాలను, ఏరియా ప్రగతిని ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) మునిగంటి శ్రీనివాస్ వెల్లడించారు. డిసెంబర్ నెలలో ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనులు కలిపి మొత్తం 57 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఏరియాలోని ఆర్.కె 5, ఆర్.కె న్యూటెక్, ఎస్.ఆర్.పి 1 భూగర్భ గనులు నూరు శాతానికి పైగా ఉత్పత్తి సాధించడం హర్షనీయమని జీఎం పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఉపరితల గనిలో రెండు ఓబి కాంట్రాక్టు పనులు నిలిచిపోవడంతో ఉత్పత్తిలో కొంత తగ్గుదల నమోదైందని వివరించారు. ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, సీనియర్ పీవో ఎస్. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, జనవరి 1, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణమూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మండల తాసిల్దార్లు ఉద్యోగ సంఘాల నాయకులు వివిధ విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చెడ్వాయి పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

## పాఠశాలల్లో పీఆర్టియుటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**పెంచికల్ పేట్, జనవరి 1, ప్రభాతవార్త :**

మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పెంచికల్ పేట్, చెడ్వాయి సహా వివిధ పాఠశాలల్లో పీఆర్టీయుటీఎస్ 2026 క్యాలెండర్ ను గురువారం మండల అధ్యక్షుడు యాదగిరి ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఐక్యతతోనే విద్యారంగ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్ బాబు, సర్పంచులు రాంచందర్ చౌదరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ అనిల్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్న శివరామ సాయియూత్ సభ్యులు

## శివ రామ సాయి యూత్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**చింతలమానేపల్లి, జనవరి 1, ప్రభాతవార్త:**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శివ రామ సాయి యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో ధరంపల్లి బారేగుడ గ్రామాల సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. వాగు ఒడ్డున పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను యూత్ సభ్యులు తొలగించారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా ఈ ప్రాంతంలో సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో స్థానిక ప్రజలు, రైతులు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పిచ్చి మొక్కల వల్ల పాములు, తేళ్లు సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళన చెందారు. ఈ సమస్యను గుర్తించిన ఎస్ ఆర్ ఎస్ యూత్ స్పందించింది. అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. యూత్ ఉపాధ్యక్షుడు బోర్లే పురుషోత్తం పాల్గొన్నారు. గ్రామస్థులు మోర్లే సుధాకర్, చంద్రు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఆదేశాలతో రోడ్డు మరమ్మతులకు శ్రీకారం

**పెంచికల్ పేట్, జనవరి 1, ప్రభాతవార్త :**

కమ్మర్గం, మురళీగూడ గ్రామాల ప్రజల సమస్యకు పరిష్కారం లభించిందని కమ్మర్గం సర్పంచ్ సులోచనభాస్కర్ గౌడ్ అన్నారు. అధ్వానంగా మారిన ప్రధాన రహదారి మరమ్మతులకు ఎమ్మెల్సీ దండే విఠల్ ఆదేశాలతో గురువారం సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారంతో గ్రామ అభివృద్ధిని వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ సర్పంచ్ ఉస్మాన్, మాజీ సర్పంచ్ లు మధునయ్య, చంద్రమోళి, సుధాకర్, నాయకులు సముద్రాల రాజన్న రమేష్, కృష్ణ నందు శంకర్ గౌడ్ బాపు, సకారం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మురళీగూడ మొరం రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సులోచనభాస్కర్ గౌడ్

# ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా మీడియా పనిచేస్తోంది

### * కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మీడియా వారధిలా పని చేస్తుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌర సంబంధాల అధికారి వై. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో, సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారించి వాస్తవాలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, తద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీలను అందజేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి నితిక పంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, తెలంగాణ తహసిల్దార్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో



క్యాలండర్లను ఆవిషరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ జిల్లా శాఖ డైరీ, కాల సూచికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, కార్యదర్శి రహీముద్దీన్, తహసిల్దార్లు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న బిజెపి నాయకులు

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

**పెంచికల్ పేట్, జనవరి 1, ప్రభాతవార్త :**

మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు ఆలం నవలోక బానయ్య ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే హరీష్ బాబు ఆదేశాల మేరకు గురువారం బిజెపి నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా, నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే హరీష్ బాబు భరోసా కలిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడె చంద్రశేఖర్, అన్నాజీ రావు, శివయ్య, కేశయ్య, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న మాజీ ఎంఎల్ఏ

## కొమురం భీం విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**బెజ్జూర్, జనవరి 1, ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండలంలోని అందుగులగూడ గ్రామంలో గురువారం మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప కొమరం భీం విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీలందరూ కొమరం భీం ఆశా సాధనకు, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమరం లక్మి హన్మంతు, సోయం చిన్నయ్య, శ్రీహరి, స్నేహ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఆదివాసీ నాయకులు, గ్రామస్తులు, కోనేరు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### - బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్

**తాండూర్, జనవరి 1, ప్రభాతవార్త :**

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ నిరంతరం కృషి చేస్తున్నదని ఐఎన్టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ అన్నారు. గురువారం కైరిగూడ ఓసీపీలో ఉద్యోగులు, కార్మికులను ఐఎన్టీయూసీ నాయకులు కలిసారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కార్మికుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఐఎన్టీయూసీ పై కొందరు చేస్తున్న విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. అనంతరం కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐఎన్టీయూ సెంటర్ కమిటీ సభ్యుడు ప్రకాష్ రావు, నాయకులు మాసాడి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్

## కార్మికుల సంక్షేమమే ఏఐటీయూసీ ధ్యేయం

**తాండూర్, జనవరి 1, ప్రభాతవార్త :**

సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయమని ఏఐటీయూసీగోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి అన్నారు. కైరిగూడ ఓసీపీ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం కార్మికులను కలిసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కార్మికులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. కార్మికులకు నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఓదేలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటియుసి నాయకులు

# పోలీసులు ఒక కుటుంబంలా బాధ్యతతో పనిచేయాలి

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జిల్లా ఎస్పీ నితిక పంత్

**ఆసిఫాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** పోలీసులు ఒక కుటుంబంలా బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ పేర్కొన్నారు. గురువారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం-2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల పట్ల జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించడమే పోలీస్ శాఖ యొక్క ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు ప్రజల ఆశలు, అంచనాలను అందుకునే విధంగా మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. విధి నిర్వహణలో సమిష్టి కృషితో పని చేయాలనీ అన్నారు. పోలీసులు ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తూ జిల్లా ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. క్రమశిక్షణ, నిబద్ధత, పరస్పర సహకారంతో విధులు నిర్వర్తిస్తే పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డిఎస్పీ వాహీదుద్దీన్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, అన్ని పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రత్యేక బృందాల సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల్లో గర్భకోశ వ్యాధి నివారణపై అవగాహన పెంపొందించుకోవాలి

### - పశు వైద్యశాల డాక్టర్ నరసింహారావు

**తాండూర్, జనవరి 1, ప్రభాతవార్త :** పశువులలో గర్భకోశ వ్యాధి నివారణపై పాడి రైతులు కనీస అవగాహన పెంపొందించుకోవాలని తాండూర్ పశువైద్యశాల డాక్టర్ నరసింహారావు అన్నారు. మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో గోపాలమిత్ర ఆధ్వర్యంలో గురువారం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యలో ఉచిత పశుగర్భకోశ వ్యాధి నివారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ పశువైద్యశాల డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ పశువులలో గర్భకోశ వ్యాధితో పాడి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ఆడి రైతులు పశువులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన గర్భకోశ వ్యాధిని అరికట్టవచ్చుని సూచించారు. అనంతరం పశువుల సోకే గర్భకోశ వ్యాధి నివారణ, చికిత్స, మందుల వాడకంపై పశువుల యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 8 ఆవులు,18 గేదజాతి పశువులకు ఉచిత గర్భకోశ పరీక్షలు చేసి మందులు వేశారు. కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన 21 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాసాడి తిరుపతి, ఉప సర్పంచ్ మిట్ట దుర్గ, గోపాలమిత్ర జిల్లా సూపర్వైజర్ రవి, గోపాలమిత్ర కళ్యాణ్, మైత్రిలు సాయికుమార్, మల్లేష్, రైతులు పాల్గొన్నారు.



చికిత్స చేస్తున్న డాక్టర్ నరసింహారావు

## ఎం.పి.డి.ఓ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**జైపూర్, జనవరి 01, ప్రభాతవార్త** మండల కేంద్రంలో ని మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎం.పీడిఓ కార్యాలయంలో ఎంపీవో బాపురావు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బందితో గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఏపీవో బాలయ్య, ఈసీ రాజ మొగిలి, పంచాయతీ కార్యదర్శులు సుమన్, రాకేష్, టిఏ సంతోష్, శిరీష, శృతి, మండల ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం

**మంచిర్యాల,జనవరి1, ప్రభాతవార్త** ఈనెల 28,29,30 తేదీలలో జరిగే సమ్మక్క సారక్క జాతర సందర్భంగా మంచిర్యాల గోదావరి నది తీరాన జరిగే సమ్మక్క సారలక్క జాతర ఏర్పాట్ల పనులపై వివిధ శాఖల అధికారులతో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ఏర్పాటు పనుల్లో ఎటువంటి సమస్య ఉండకుండా జాతరకు వచ్చు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులకు పలు సూచనలను ఆదేశించారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష సమావేశంలో మంచిర్యాల శాసనసభ్యులు

## క్యాతన్ పల్లి ప్రజలకు బి.ఆర్.ఎస్ నాయకుల శుభాకాంక్షలు

**రామకృష్ణాపూర్, జనవరి 01, ప్రభాతవార్త** పట్టణ ప్రజలకు బి.ఆర్.ఎస్ నాయకులు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామకృష్ణాపూర్ ఎస్.ఐ భూమేష్, క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజులకు బి.ఆర్.ఎస్ నాయకులు నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసిబి శుభాకాంక్షలు తెలియజేశారు.బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, మాజీ కౌన్సిలర్లు, యూత్, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.





ఏఎంసీ చైర్ పర్సన్ ఇరుకుల మంగతో పద్మశాలి సంఘం నాయకులు

## రైతు సంక్షేమానికి కృషి చేస్తా..

**ఆసిఫాబాద్, జనవరి 1, ప్రభాతవార్త** రైతు సంక్షేమానికి కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఇరుకుల్లా మంగ అన్నారు. ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఎన్నికైన సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. పద్మశాలీల రాజకీయ ఎదుగుదలకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా ఆంజనేయులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అనుమండ్ల శ్రీకాంత్, అల్లె శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు జంజిరాల పుష్పలత, సంఘం నాయకులు గుండా శంకర్, కోమటిపల్లి లింగయ్య, వనమాల ధర్మయ్య, శైలేందర్, ప్రణయ్, విజయ, రేవతి, జయ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ లలిత, ఎంఈఓ మల్లేశం

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**తాండూర్, జనవరి 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఎంఈఓ మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా సెక్టోలర్ అధికారులు చౌదరి, సత్యనారయణ మూర్తి హాజరై మాట్లాడుతూ భవిత కేంద్రంలో అర్హులైన దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు చేర్పించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిత కేంద్రాలు, దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరఫి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడాల లలిత, ఉప సర్పంచ్ కాపర్తి సుభాష్, వార్డ్ మెంబర్ అభిల, ఐబీ పాఠశాల హెచ్ఎం కోమల, ఐఈఆర్పిలు వెంకటేశ్వర్లు, సతీష్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

**తాండూర్, జనవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని మాదారం ఐఎస్టీయూసీ కార్యాలయం ఆవరణలో గురువారం మాదారం సర్పంచ్ కుశ్నపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారామ క్యాలెండర్ 2026 ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గట్టు లక్ష్మణ్, వార్డు సభ్యులు గొర్లపల్లి బానేష్, యూత్ మండల అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



## క్రీడల్లో గ్రీన్ వుడ్ విద్యార్థుల సత్తా

### - రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఘన సన్మానం

**మందమర్రి, జనవరి 01, ప్రభాతవార్త**

మందమర్రి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న గ్రీన్ వుడ్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో ప్రతిభ చాటి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ జి. భరద్వాజ నాయుడు అభినందించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులుస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వివరాలు ఇలా ఉన్నాయి: హరిణి (10వ తరగతి) – క్రికెట్ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినారు. మోక్ష (8వ తరగతి) – హ్యాండ్‌బాల్‌లో రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారు. శ్రీ నిత్య (8వ తరగతి) – క్రికెట్ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపిక, భువన్ తేజ (9వ తరగతి) – క్రికెట్ క్రీడలో రాష్ట్ర స్థాయిలో పాల్గొనడంశ్రీజల్ (7వ తరగతి) – లాంగ్ జంప్, 200 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడ్డారు.

**క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం..**

ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ జి. భరద్వాజ నాయుడు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణిస్తూ భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

**అభినందనలు తెలిపిన పాఠశాల యాజమాన్యం..**

ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఏ.జి.యం పవన్ కుమార్, ప్రిన్సిపాల్ చంద్రమోహన్, వైస్ ప్రిన్సిపాల్ జి. తిరుపతి, పీఈటీ సాగర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా అభినందించారు.

## బిఎస్‌పి శ్రేణులారా.. మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కండి

### - పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

**మందమర్రి, జనవరి 01 ప్రభాతవార్త**

బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) మంచిర్యాల జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలోని మామ్స్ మిల్లెట్స్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఏనుగు జెండా ఎగరాలిసమావేశం ఉత్సాహభరితంగా, వాడివేడిగా కొనసాగింది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బి.ఎస్.పి ఘన విజయం సాధించి ఏనుగు జెండా ఎగరేయాలని జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు, ముఖ్యంగా మందమర్రి మున్సిపాలిటీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.పార్టీ బలోపేతానికి కృషిరాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజాసమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.పాల్గొన్న నాయకులు ఈ సమావేశంలో మంచిర్యాల–జగిత్యాల జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా ఇన్‌చార్జులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, జిల్లా నాయకులు బూడిద మల్లేష్, ఎన్. రెడ్డి తిరుపతి, మడిపల్లి రాములు, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ జీపు జాతను జయప్రదం చేయండి

**బెల్లంపల్లి, జనవరి 01, ప్రభాతవార్త**

సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టబోయే జీపు జాతను జయప్రదం చేయాలని సిపిఐ తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామ కమిటీ సమావేశంలో నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. ఆ సమావేశంలో తాండూర్ మండలంలోని ఐబి చౌరస్తా లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 3/2026న ప్రతి గ్రామంలో జీపు జాత సందర్శిస్తుందని ఈ జాతకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్ముణ్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ మిట్టపల్లి వెంకటస్వామి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ హాజరవుతారని, జనవరి 10న రామకృష్ణాపూర్‌లో బహిరంగ సభ ఉంటుందని అలాగే ఖమ్మంలో జనవరి 18 2026న 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభ ఉంటుందని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని, భారత గడ్డపై సిపిఐ 100 చరిత్ర అని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని 1925 డిసెంబర్ 26న సిపిఐ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ పట్టణంలో ఆవిర్భవించిన తరువాతనే మొట్టమొదటిగా సిపిఐ డిమాండ్ చేసిందని, ఆ దిశగా పోరాడిన చరిత్ర సిపిఐది అని, భారతదేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రాంతంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి నటువంటి పార్టీ సిపిఐ అని, స్వాతంత్రం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం, భూ సంస్కరణాలు అమలు కోసం, పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై, బానిసత్వానికి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకారులను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, దున్నేవానికి భూమి నినాదంతో దొరల గడీలను బద్దలు కొట్టి పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, జనవరి 18న ఖమ్మం వేదికగా జరిగే 40 దేశాల నుండి కమ్యూనిస్టు నాయకులు హాజరవుతున్నారని ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలి పోతుందని, సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి, ఎలిగేటి భీమేష్ సిపిఐ బోయపల్లి గ్రామ కార్యదర్శి, కొండ సాయికుమార్ సిపిఐ చంద్రపల్లి గ్రామ కార్యదర్శి, కంబాల చందు, గజ్జల వెంకన్న, కాల్వ రాగులయ్య, అంగల మల్లేష్, నాయిని లక్ష్మయ్య, ఎడ్ల బాపు, మేకల భీమేష్, బోరే భీమేష్, కమ్మరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌కు బోథ్ ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**నేరడిగొండ, జనవరి 1, ప్రభాతవార్త:**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమాలు, రాజకీయ పరిణామాలపై సంక్షిప్తంగా చర్చ జరిగినట్లు సమాచారం.

## ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై

**సిరికొండ, జనవరి 01, ప్రభాతవార్త:**

సిరికొండ మండల ఎస్సై పూజ జిల్లా కేంద్రంలో ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో లో బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను కలిసి మొక్క, పండ్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా డిఎస్పి జీవన్ రెడ్డి, జిల్లా ఉన్నత అధికారులు, ఆయా మండలాలకు సంబంధించిన సిఐలు, ఎస్సైలు, ఏఎస్ఐలు, తదితరులు ఉన్నారు.






## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రచార సామగ్రి ఆవిష్కరణ

**అదిలాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు–2026కు సంబంధించి స్టిక్కర్లు, పాంప్లెట్లు, బ్యానర్లను గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రవీందర్ కుమార్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.


గెలిచిన జట్టుకు బహుమతి ప్రధానం చేస్తున్న వెరబెల్లి రఘునాథ్

## క్రికెట్ టోర్నమెంట్ విజేత ఛత్రపతి శివాజీ జట్టు

**మంచిర్యాల, జనవరి 1, ప్రభాతవార్త**

భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా డిసెంబర్ 23న రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభం అయిన అటల్ బిహారీ వాజపేయి మెమోరియల్ క్రికెట్ 8వ ఎడిషన్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ గురువారం రోజు మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించారు.ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి హాజరై ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు.అనంతరం ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన ఛత్రపతి శివాజీ జట్టు క్రీడాకారులకు విన్నర్ ట్రోఫీ మరియు 15 వేల రూపాయలు క్యాష్ ప్రైజ్ అందజేయగా, రన్నర్‌గా నిలిచిన ముజ్జు 11 జట్టుకు రన్నర్ ట్రోఫీ 10,000 రూపాయల క్యాష్ ప్రైజ్ క్రీడాకారులకు అందజేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలుగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నాయకత్వంలో ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా యువతను క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తుంది అని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న 64 జట్లు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రం క్రీడాకారులకు అడ్డ అని తెలిపారు. మంచిర్యాల జిల్లా యువత చాలా క్రీడా నైపుణ్యం ఉందని వారిని క్రీడల్లో ప్రోత్సహించడానికి ప్రతి ఏడాది క్రికెట్, కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో యువత కోసం వివిధ క్రీడల్లో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, వెరబెల్లి రవీందర్ రావు, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, ఆకుల అశోక్ వర్ధన్, అమిరిశెట్టి రాజ్ కుమార్, గడ్డం స్వామి రెడ్డి, మాధవరపు వెంకట రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

### దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో

# భీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలు

**బెల్లంపల్లి, జనవరి 01, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి గోమాస రాజం అధ్యక్షతన 208వ భీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు బహుజన భారత మూలవసులు మహార్ సైనికులు విజయగాదె భీమా కోరేగావ్ యుద్ధం అని అన్నారు. ఛత్రపతి శివాజీ సామ్రాజ్యంలోని సైన్యంలో మంగ్‌లు, మహార్, చమర్ లు సైనికులుగా ఉండే వారు ఛత్రపతి శివాజీ తదనంతరం మరాఠా పిశ్వా బ్రాహ్మణులు తమ సైన్యంలో మంగ్‌లు, మహార్, చమర్‌లను మనుధర్మ శాస్త్రం ప్రకారం వర్ణ వ్యవస్థను ఏర్పాటు చేసి మనుషులను నాలుగు భాగాలుగా విడదీసి శూద్రులుగా అతి శూద్రులుగా విభజించి సైన్యం నుండి తొలగించి ఊరుకు దూరంగా తరిమివేసి పశువులకంటే హీనంగా చూసేవారని అన్నారు. అదే సమయంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు మన దేశం మీదికి మరాఠా పిశ్వా బ్రాహ్మణుల పైన దండయాత్రకు వచ్చిన వారు ఈ మహార్ సైనికుల వద్దకు వచ్చి మా తరపున యుద్ధం చేయవలసిందిగా కోరరన్నారు. కానీ, మన దేశంతో యుద్ధం చేయడం ఇష్టం లేని మహార్ సైనికులు మరాఠా పిశ్వా బ్రాహ్మణుల రాజు



అయిన రెండవ బాజీరావును కలిసి మీరు మా మీద పెట్టిన ఆంక్షలను ఎత్తి వేస్తే మేము మీ తరపున యుద్ధం చేస్తాం అని చెప్పడంతో మీరు మా తరపున యుద్ధం చేసిన చేయక పోయిన మేము గెలిసిన ఒడిన మీ మీద విధించిన ఆంక్షలను వెంట్రుక వాసి కూడా ఎత్తి వేయడం జరుగదు అని అనడంతోఆత్మ గౌరవం దెబ్బతిన్న మహార్ సైనికులు ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున మరాఠా పిశ్వా బ్రాహ్మణులపై యుద్ధం చేయడం జరిగినది కేవలం 500 మంది మహార్ సైనికులు ఉండగా మరాఠా పిశ్వా బ్రాహ్మణుల సైనికులు 28 వేల మందితో ఉన్న మరాఠా పిశ్వా బ్రాహ్మణుల సైన్యంను చూసి భయపడిన ఈస్ట్ ఇండియా ఇప్పుడు యుద్ధం వద్దు తర్వాత సైన్యాన్ని సమకూర్చుకొని యుద్ధం చేద్దాం అంటే చరిత్రలో మనకంటూ ఒక పేజీ ఉండాలి ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మన ఆత్మ గౌరవానికి బ్రాహ్మణ ఆధిపత్యానికి జరుగుతున్న యుద్ధం అని మన చివరి రక్తం బొట్టు ఉన్నంత వరకు పోరాడండి అని మహార్ సైన్యాధ్యక్షుడు సిద్ధినాగ్ పిలుపునివ్వడంతో 1818 జనవరి 01 న భీమా నది ఒడ్డున భీకర పోరాటం చేసి మరాఠా పిశ్వా బ్రాహ్మణుల సైనికులను రోజా కోత కోయగా వారి రక్తం భీమా నదిలో ఏరులై పరింది అని అన్నారు. ఈ యుద్ధంలో రెండవ బాజీరావు కొడుకు తల నరికి రెండవ బాజీరావుకు పంపగా అతను తన కొడుకు తల చూసి పిచ్చిపట్టినట్టు అరుస్తూ యుద్ధభూమి నుండి పారిపోయాడు. ఆ యుద్ధంలో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న మహార్ సైనికులు ఈ యుద్ధంలో 22 మంది వీరమరణం చెందారు. వారికి గుర్తుగా 1923లో భీమా నది ఒడ్డున ఒక స్మారక స్థూపాన్ని నిర్మించడం జరిగింది. ఈ స్మారక స్థూపాన్ని 1927 జనవరి 01 తేదీన అంబేడ్కర్ సందర్శించి ఈ వీరుల వీరగాధను ప్రపంచానికి తెలియజేసి ఈ స్మారక స్థూపాన్ని ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన క్రమం తప్పకుండా వెళ్ళేవారు. అంబేడ్కర్ వారసత్వాన్ని కొనసాగింపుగా ఈ భీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.



అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

## ఘనంగా విజయశౌర్య దివస్

**నార్నూర్, జనవరి 1, ప్రభాతవార్త:**

28000 పేశ్వాలపై 500 మంది మహార్ సైనికులు తిరుగుబాటు చేసి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించే విజయశౌర్య దివస్ ను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. బాబాసాహెబ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాలను వృధా కానీయవద్దని వారి స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బ్రీజులాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరావ్, దళిత రత్న కోర్రల మహేందర్, కేశవ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ రాజర్షి షాకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**అదిలాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:**

2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు పుస్తకాలు, పెన్నులు, బ్లాంకెట్లు అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా కేక్ కట్ చేసి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**నిర్మల్‌రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:**

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు, నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్ఛాలను అందించారు. మిఠాయిలు తినిపించి, కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు ఉద్యోగులకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం ఉద్యోగులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, జిల్లా ప్రగతిలో కీలక ప్రాత్ర పోషించారని తెలిపారు. ఈ ఏడాదిలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, రెవెన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ, ఖజానా, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ప్రణాళిక, పౌర సరఫరాల, యువజన క్రీడల, భూ కొలతల శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆంగ్లనూతన సంవత్సరం వేడుకలు

**సారంగాపూర్, జనవరి 01, ప్రభాతవార్త:**

మండలంలో పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరిపారు. పాఠశాలలలో కేకులను కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బండరేవ్‌తండా విద్యార్థినీ, విద్యార్థులను గ్రామంలోని జగదాంబ దేవి, నాను మహారాజ్ గుడిలను పిల్లలు, ఉపాధ్యాయులు దర్శించుకున్నారు. ఆలయ పూజారి జాధవ్ రోహిదాస్ తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు. పూజారి మాట్లాడుతు ఉపాధ్యాయులు ఈ విధంగా ఆధ్యాత్మిక విధానాలను తెలుపుతేనే వారికి చక్కటి భవిష్యత్తు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, మస్కూరి భీమేష్, అంగన్వాడీ టీచర్ వత్సల తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్వల భవిష్యత్ కోసం చదవాలి: సర్పంచ్ కావేరి

**నార్నూర్, జనవరి 1, ప్రభాతవార్త:**

ప్రతి విద్యార్థి తన ఉజ్వల భవిష్యత్ కోసం చదవాలని సర్పంచ్ బాణోత్ కావేరి గజానంద్ నాయక్ అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, ఆశ్రమ హైస్కూల్ ల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమ ఆకాంక్షకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. లక్ష్య సాధనకై ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్, హెడ్ మాస్టర్ విట్టల్, వార్డెన్ వనిత, పిడి విశ్వనాథ్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏఎస్సై నరేష్

## తండ్రి జ్ఞాపకార్థం పేదలకు అండగా పోలీస్ అధికారి

**వేమనపల్లి, జనవరి 01, ప్రభాతవార్త**

మండలంలోని నీల్వాయి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై నరేష్ తన ఉదారతను చాటుకున్నారు. తన తండ్రి అంబాదాస్ స్మారకార్థం రాజారం గ్రామపంచాయతీలోని నిరుపేదలకు ఆయన శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం చలికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలు చలితో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నరేష్ తెలిపారు. తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజారం సర్పంచ్ ఎనుగంటి మల్లేశ్వరి, శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పోశం, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏడాది పొడవునా మొక్కలు నాటుదాం: అశోక్ రాథోడ్

**దిలావర్‌పూర్, జనవరి 1, ప్రభాతవార్త:**

ఒక చెట్టు 100 మంది ప్రాణాలతో సమానమని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ అశోక్ అన్నారు. గురువారం దిలావర్‌పూర్ మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో నాయకులతో కలిసి మొక్కలు నాటారు. నూతన సంవత్సరం సందర్భంగా మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. 365 రోజులు మొక్కలు నాటితే పర్యావరణ సమతుల్యతను కాపాడుకున్న వాళ్ళమవుతామని పేర్కొన్నారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ రామ్ కిషన్, నర్సాపూర్(జి) మండల అధ్యక్షుడు తోడిశెట్టి సుధన్, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.